| అపొస్తలుల కార్యములు 9వ అధ్యాయము | | Acts 9 |
|---|---|---|
| సౌలు ఇంకను ప్రభువు యొక్క శిష్యులను బెదిరించుటయును హత్య చేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధాన యాజకుని యొద్దకు వెళ్ళి, | 1 | And Saul, yet breathing out threatenings and slaughter against the disciples of the Lord, went unto the high priest, |
| ఈ మార్గమందున్న పురుషులనైనను స్త్రీలనైనను కనుగొనిన యెడల వారిని బంధించి యెరూషలేమునకు తీసుకొని వచ్చుటకు దమస్కులోని సమాజముల వారికి పత్రికలిమ్మని అడిగెను. | 2 | And desired of him letters to Damascus to the synagogues, that if he found any of this way, whether they were men or women, he might bring them bound unto Jerusalem. |
| అతడు ప్రయాణము చేయుచు దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు, అకస్మాత్తుగా ఆకాశమునుండి ఒక వెలుగు అతని చుట్టు ప్రకాశించెను. | 3 | And as he journeyed, he came near Damascus: and suddenly there shined round about him a light from heaven: |
| అప్పుడతడు నేలమీద పడి – సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను. | 4 | And he fell to the earth, and heard a voice saying unto him, ***Saul, Saul, why persecutest thou me?*** Matt 25:40, 1st Cor 8:12 |
| ప్రభువా, నీవెవ్వరవని అతడడుగగా, ఆయన – "నేను నీవు హింసించుచున్న యేసును. మునికోలలకు యెదురు తన్నుట నీకు కష్టము" అని హెబ్రీ భాషలో ఆ స్వరము పలుకుట వినెను. | 5 | And he said, Who art thou, Lord? And the Lord said, ***I am Jesus whom thou persecutest: it is hard for thee to kick against the pricks.*** |
| ఆయన "నీవు లేచి పట్టణములోనికి వెళ్ళుము. అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడును" అని చెప్పెను. | 6 | And he trembling and astonished said, Lord, what wilt thou have me to do? And the Lord said unto him, ***Arise, and go into the city, and it shall be told thee what thou must do.*** |
| అతనితో ప్రయాణము చేసిన మనుష్యులు ఆ స్వరము వినిరి గాని ఎవనిని చూడక మౌనులై నిలువబడిరి. | 7 | And the men which journeyed with him stood speechless, hearing a voice, but seeing no man. |
| సౌలు నేల మీద నుండి లేచి కన్నులు తెరచినను ఏమియు చూడలేకపోయెను గనుక వారతని చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి. | 8 | And Saul arose from the earth; and when his eyes were opened, he saw no man: but they led him by the hand, and brought him into Damascus. |
| అతడు మూడు దినములు చూపులేక అన్నపానములేమియు పుచ్చుకొనకుండెను. | 9 | And he was three days without sight, and neither did eat nor drink. |
| దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు – అననీయా అని అతని పిలువగా, | 10 | And there was a certain disciple at Damascus, named Ananias; and to him said the Lord in a vision, ***Ananias.*** And he said, Behold, I am here, Lord. |
| అతడు – ప్రభువా, ఇదిగో నేనున్నాననెను. అందుకు ప్రభువు – "నీవు లేచి తిన్ననిదనబడిన వీధికి వెళ్ళి యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అను వానికొరకు విచారించుము. ఇదిగో అతడు ప్రార్థన చేయుచున్నాడు. అతడు అననీయ | 11 | And the Lord said unto him, ***Arise, and go into the street which is called Straight, and enquire in the house of Judas for one called Saul, of Tarsus: for, behold, he prayeth,*** |
| అనునొక మనుష్యుడు లోపలికి వచ్చి తాను దృష్టి పొందునట్లు తనమీద చేతులుంచుట చూచి యున్నాడు" అని చెప్పెను. | 12 | ***And hath seen in a vision a man named Ananias coming in, and putting his hand on him, that he might receive his sight.*** |
| అందుకు అననీయ – ప్రభువా, ఈ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతనిని గూర్చి అనేకుల వలన వింటిని. | 13 | Then Ananias answered, Lord, I have heard by many of this man, how much evil he hath done to thy saints at Jerusalem: |
| ఇక్కడను నీ నామమును బట్టి ప్రార్థన చేయు వారందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకుల వలన అధికారము పొందియున్నాడని ఉత్తరమిచ్చెను. | 14 | And here he hath authority from the chief priests to bind all that call on thy name. |
| అందుకు ప్రభువు –"నీవు వెళ్ళుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేనేర్పరచుకొనిన సాధనమైయున్నాడు. | 15 | But the Lord said unto him, ***Go thy way: for he is a chosen vessel unto me, to bear my name before the Gentiles, and kings, and the children of Israel:*** |
| ఇతడు నా నామము కొరకు ఎన్ని శ్రమలను అనుభించవలెనో నేను ఇతనికి చూపుదును." అని అతనితో చెప్పెను. | 16 | ***For I will shew him how great things he must suffer for my name's sake.*** |

| | | |
|---|---|---|
| అననీయ వెళ్ళి ఆ ఇంట ప్రవేశించి, అతని మీద చేతులుంచి సౌలా, సహోదరుడా, నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు నీవు దృష్టిపొంది పరిశుద్ధాత్మతో నింపబడుటకు నన్ను పంపియున్నాడని చెప్పెను. | 17 | And Ananias went his way, and entered into the house; and putting his hands on him said, Brother Saul, the Lord, even Jesus, that appeared unto thee in the way as thou camest, hath sent me, that thou mightest receive thy sight, and be filled with the Holy Ghost. |
| అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి లేచి బాప్తిస్మము పొందెను. | 18 | And immediately there fell from his eyes as it had been scales: and he received sight forthwith, and arose, and was baptized. |
| తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను. పిమ్మట అతడు దమస్కులో నున్న శిష్యులతో కూడ కొన్ని దినములుండెను. | 19 | And when he had received meat, he was strengthened. Then was Saul certain days with the disciples which were at Damascus. |
| వెంటనే సమాజ మందిరములలో యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించుచు వచ్చెను. | 20 | And straightway he preached Christ in the synagogues, that he is the **Son of God**. |
| వినిన వారందరు విభ్రాంతి నొంది యెరూషలేములో ఈ నామమును బట్టి ప్రార్థన చేయువారిని నాశనము చేసిన వాడితడే కాడా? వారిని బంధించి ప్రధాన యాజకులయొద్దకు కొనిపోవుటకు ఇక్కడకు కూడా వచ్చియున్నాడని చెప్పుకొనిరి. | 21 | But all that heard him were amazed, and said; Is not this he that destroyed them which called on this name in Jerusalem, and came hither for that intent, that he might bring them bound unto the chief priests? |
| అయితే సౌలు మరి ఎక్కువగా బలపడి – ఈయనే క్రీస్తు అని ఋజువు పరచుచు దమస్కులో కాపురమున్న యూదులను కలవరపరచెను. | 22 | But Saul increased the more in strength, and confounded the Jews which dwelt at Damascus, proving that this is very Christ. |
| అనేక దినములు గతించిన పిమ్మట యూదులు అతనిని చంపనాలోచింపగా, వారి ఆలోచన సౌలునకు తెలియవచ్చెను. | 23 | And after that many days were fulfilled, the Jews took counsel to kill him: |
| వారు అతనిని చంపవలెనని రాత్రింబగళ్ళు ద్వారములయొద్ద కాచుకొనుచుండిరి. | 24 | But their laying await was known of Saul. And they watched the gates day and night to kill him. |
| గనుక అతని శిష్యులు రాత్రివేళ అతనిని తీసుకొనిపోయి గంపలో ఉంచి గోడగుండా అతనిని క్రిందకు దించిరి. | 25 | Then the disciples took him by night, and let him down by the wall in a basket. |
| అతడు యెరూషలేములోనికి వచ్చి శిష్యులతో కలుసుకొనుటకు యత్నము చేసెను గాని అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. అయితే బర్నబా అతనిని దగ్గరకు తీసి | 26 | And when Saul was come to Jerusalem, he assayed to join himself to the disciples: but they were all afraid of him, and believed not that he was a disciple. |
| అపొస్తలుల యొద్దకు తోడుకొని వచ్చి – అతడు త్రోవలో ప్రభువును చూచెననియు ప్రభువు అతనితో మాటలాడెననియు అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా<br>బోధించెననియు వారికి వివరముగా తెలియపరచెను. | 27 | But Barnabas took him, and brought him to the apostles, and declared unto them how he had seen the Lord in the way, and that he had spoken to him, and how he had preached boldly at Damascus in the name of Jesus. |
| అతడు యెరూషలేములో వారితో కూడ వచ్చుచు పోవుచు, ప్రభువు నామమును బట్టి ధైర్యముగా బోధించుచు, | 28 | And he was with them coming in and going out at Jerusalem. |
| గ్రీకు భాషనుమాట్లాడు యూదులతోమాటలాడుచు తర్కించుచు నుండెను. వారు అతనిని చంప ప్రయత్నము చేసిరి గాని, | 29 | And he spake boldly in the name of the Lord Jesus, and disputed against the Grecians: but they went about to slay him. |
| సహోదరులు దీనిని తెలిసికొని అతనిని కైసరయకు తోలుకొని వచ్చి తార్సునకు పంపిరి. కావున యూదయ గలిలయ | 30 | Which when the brethren knew, they brought him down to Caesarea, and sent him forth to Tarsus. |
| సమరయ దేశములందంతట సంఘము కట్టబడుచు క్షేమాభి వృద్ధి నొందుచు సమాధానము కలిగియుండెను. మరియు ప్రభువు నందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను. | 31 | Then had the churches rest throughout all Judaea and Galilee and Samaria, and were edified; and walking in the fear of the Lord, and in the comfort of the Holy Ghost, were multiplied. |
| ఆ తరువాత పేతురు సకల ప్రదేశములలో సంచారము చేయుచు, లుద్దలో కాపురమున్న పరిశుద్ధుల యొద్దకు వచ్చెను. | 32 | And it came to pass, as Peter passed throughout all quarters, he came down also to the saints which dwelt at Lydda. |
| అక్కడ పక్షవాయువు కలిగి ఎనిమిది యేండ్లనుండి మంచము పట్టి యుండిన ఐనెయ అను ఒక మనుష్యుని చూచి, | 33 | And there he found a certain man named Aeneas, which had kept his bed eight years, and was sick of the palsy. |
| పేతురు – ఐనెయా, యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరచుచున్నాడు, నీవు లేచి నీ పరుపు | 34 | And Peter said unto him, Aeneas, Jesus Christ maketh |

| | | |
|---|---|---|
| నీవే పరచుకొనుమని అతనితో చెప్పగా, | | thee whole: arise, and make thy bed. And he arose immediately. |
| వెంటనే అతడు లేచెను. లుద్దలోను షారోనులోను కాపురమున్న వారందరు అతని చూచి ప్రభువు తట్టు తిరిగిరి. | 35 | And all that dwelt at Lydda and Saron saw him, and turned to the Lord. |
| మరియు యొప్పేలో తబితా అను ఒక శిష్యురాలు యుండెను. ఆమెకు భాషాంతరమున దొర్కా అనగా లేడి అని పేరు. ఆమె సత్క్రియలును, ధర్మకార్యములను బహుగా చేసియుండెను. | 36 | Now there was at Joppa a certain disciple named Tabitha, which by interpretation is called Dorcas: this woman was full of good works and almsdeeds which she did. |
| ఆ దినములయందు ఆమె కాయిలా పడి చనిపోగా వారు శవమును కడిగి మేడగదిలో పరుండబెట్టిరి. లుద్ద యొప్పేకు | 37 | And it came to pass in those days, that she was sick, and died: whom when they had washed, they laid her in an upper chamber. |
| దగ్గరగా నుండుట చేత పేతురు అక్కడనున్నాడని శిష్యులు విని, అతడు తడవు చేయక తమయొద్దకు రావలెనని వేడుకొనుటకు ఇద్దరు మనుష్యులను అతని యొద్దకు పంపిరి. | 38 | And forasmuch as Lydda was nigh to Joppa, and the disciples had heard that Peter was there, they sent unto him two men, desiring him that he would not delay to come to them. |
| పేతురు లేచి వారితో కూడా వెళ్ళి అక్కడ చేరినప్పుడు వారు మేడగదిలోనికి అతనిని తీసుకొని వచ్చిరి. విధవరాండ్రందరు వచ్చి ఏడ్చుచు, దొర్కా తమతోకూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలును, వస్త్రములును చూపుచు అతని యెదుట నిలిచిరి. | 39 | Then Peter arose and went with them. When he was come, they brought him into the upper chamber: and all the widows stood by him weeping, and shewing the coats and garments which Dorcas made, while she was with them. |
| పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్ళూని ప్రార్థన చేసి శవమువైపు తిరిగి – తబితా, లెమ్మనగా ఆమె కన్నులు తెరచి పేతురును చూచి లేచి కూర్చుండెను. | 40 | But Peter put them all forth, and kneeled down, and prayed; and turning him to the body said, Tabitha, arise. And she opened her eyes: and when she saw Peter, she sat up. |
| అతడామెకు చెయ్యి నిచ్చి లేవనెత్తిపరిశుద్ధులనువిధవరాండ్రను పిలిచి ఆమెను సజీవురాలునుగా వారికి అప్పగించెను. | 41 | And he gave her his hand, and lifted her up, and when he had called the saints and widows, presented her alive. |
| ఇది యొప్పే యందంతట తెలిసినప్పుడు అనేకులు ప్రభువు నందు విశ్వాసముంచిరి. | 42 | And it was known throughout all Joppa; and many believed in the Lord. |
| పేతురు యొప్పేలో సీమోనను ఒక చర్మకారునియొద్ద బహు దినములు నివసించెను. | 43 | And it came to pass, that he tarried many days in Joppa with one Simon a tanner. |